క్లుప్తంగా

రేపు ఉచిత వైద్య శిబిరం

తుని: పట్టణంలో మంగళవారం ఉచిత గ్యాస్ట్రో, లివర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు రోటరీక్లబ్ సర్వీస్ ప్రాజెక్ట్ చైర్మన్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కుసుమంచి సుబ్బరాయులు, తుని రోటరీక్లబ్ అధ్యక్షుడు నేరెళ్ల సతీష్ ఆదివారం తెలిపారు. ఈ శిబిరంలో రూ.1600 విలువ చేసే మెడికల్ చెకప్ ఉచితంగా అందిస్తారన్నారు. లివర్ స్కాన్, ఓపీ కన్సల్టేషన్, బీపీ, సుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారు. ప్రఖ్యాత గాస్ట్రో వైద్య నిపుణులు డాక్టర్ ఎం.గౌతమ్‌కుమార్ పర్యవేక్షణలో రోగులకు సూచనలు, సలహాలు ఇస్తారన్నారు. తుని పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జగనన్న కాలనీల్లో వసతుల కల్పనకు కృషి



వాటర్ ట్యాంకుకు భూమి పూజ చేస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రమణ

తుని రూరల్: జగనన్న కాలనీల్లో వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతల రమణ అన్నారు. మండలంలోని వి.కొత్తూరు జగనన్న కాలనీలో రూ.39 లక్షలతో నిర్మించే 40 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు నిర్మాణానికి ఆదివారం ఆయన భూమి పూజ చేశారు. జగనన్న కాలనీల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రభుత్వం విరివిగా వాటర్ ట్యాంకులను నిర్మిస్తోందని తెలిపారు. మండల వ్యవసాయ సలహా మండలి సభ్యుడు దుంగల నాగేశ్వరరావు, , బోజంకి వెంకటరమణ, సూరెడ్డి లోవరాజు, కిల్లి నాయుడు, సప్పా శ్రీను, సిరికి లోవరాజు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం



విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సైంటిఫిక్ ఆఫీసర్ మధుసూదన్

ఏలేశ్వరం: పట్టణంలోని భాష్యం స్కూల్ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. స్కూల్ ఆవరణలో విద్యార్థులకు ఆటలు, పాటలు పోటీలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు వేషధారణలు, నృత్యాలతో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ గొల్లపల్లి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఆటపోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు బాగా చదివి పరీక్షలు ఉత్తమ ఫలితాలు సాధించాలని వక్తలు సూచించారు. ప్రముఖ వైద్యుడు ఎస్.విజయబాబు, జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ సీహెచ్ మధుసూదన్, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ ఉషారాణి పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు

కిర్లంపూడి: మండలంలోని జగపతినగరం, కృష్ణవరం, తామరాడ, సింహాద్రిపురం, రాజుపాలెం గ్రామాల్లో ఆదివారం ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని పంచాయతీ సిబ్బంది రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించారు. డ్రైన్లలో పూడిక తీసి బ్లీచింగ్ చల్లారు. రానున్న వేసవిని దృష్టిలో ప్రతి ఒక్కరూ తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

తుని: పది, ఇంటర్మీడియెట్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని అమర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దల్లి అమర్‌నాథ్ అన్నారు. స్థానిక బాప్టిస్ట్ చర్చి, కల్వరి ప్రేమ సంఘం ఆవరణలో ఆదివారం పది, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు పరీక్షలు భయం లేకుండా ఏలా రాయాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. దల్లి శ్యాంసన్ ఆధ్వర్యంలో పాస్టర్లు జి.మధు, జయకుమార్ విద్యార్థులు పరీక్షలో విజయం సాధించాలని ఆశీర్వదించారు. స్కాట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు బీజేవీ ప్రసాద్ సమక్షంలో వంద మంది విద్యార్థులకు పరీక్ష రాసేందుకు అట్టలు, పెన్నులు, రబ్బర్లు పంపిణీ చేశారు.

భూములకు పట్టాలివ్వాలి

తొండంగి: మండలంలోని కోదాడ, కొమ్మనాపల్లి ప్రాంతంలో తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలంటూ దళితులు ఆదివారం నిరసన తెలిపారు. కోదాడ ఉప్పు చెరువు, కొమ్మనాపల్లి ప్రాంతంలో సుమారు 70 ఎకరాల భూములను తాము సాగు చేసుకుంటున్నామని, వాటికి పట్టాలిప్పించాలని డిమాండ్ చేస్తూ కొద్ది రోజులుగా దళితులు ఆందోళన చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల పెద్దాపురం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. దీనిపై తహసీల్దార్ సుబ్రహ్మణ్యాన్ని వివరణ కోరగా పట్టాలివ్వాలని కోరుతున్న భూములు రికార్డుల ప్రకారం జిరాయితీ భూములని తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తొండంగి: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు తొండంగి ఎస్సై ఎస్.రవికుమార్ ఆదివారం తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని తాటియాకులపాలేనికి చెందిన అంబుజాలపు సత్యనారాయణ (23) ఈ నెల 8న పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, బంధువులు అతడిని కాకినాడ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



తుని మండలం ఎస్.అన్నవరంలో కేక్ కట్ చేస్తున్న వైస్ ఎంపీపీ, నాయకులు



ఏలేశ్వరంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ సంబరాలు



తునిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కోటనందూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

ఊరూవాడా నిండుగా.. ఆవిర్భావ పండగ

- ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం
- కేక్ కట్ చేసి సంబరాలు జరిపిన పార్టీ శ్రేణులు
- గ్రామాల్లో సేవా కార్యక్రమాలు

తుని: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో ఆదివారం పండగలా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాలు ఆధ్వర్యంలో తుని శ్రీరామా సెంటర్లో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్ జెండాను ఆవిష్కరించగా మంత్రి దాడిశెట్టి రాజా సోదరుడు, దాడిశెట్టి నరసయ్య చారిటబుల్ ట్రస్ డైరెక్టర్ దాడిశెట్టి శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకూ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, లోవదేవస్థానం చైర్మన్ గొర్లి అచ్చియ్యనాయుడు, గాంధీ సత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, వైఎస్సార్ సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బొంగు ఉమారావు, ఎంపీపీలు బొప్పన రాము, లగుడు శ్రీనివాస్, జెడ్ ఆర్‌యూసీసీ సభ్యుడు బోడపాటి శ్రీను, తుని మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కొయ్యా మురళీ, పార్టీ తుని మండల అధ్యక్షుడు పోతల రమణ, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పోతుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రం సుభిక్షం

ప్రత్తిపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బెహరా దొరబాబు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పర్వత కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గతంలో కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఆయన కలలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి బడుగు బలహీల వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు ఎమ్మెల్యే పర్వత పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యుడు రెడ్నం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సీంద్రపు భాస్కరరావు, లంపకలోవ సొసైటీ అధ్యక్షుడు గొంతిన సురేష్, మండల కో ఆప్షన్ సభ్యుడు గంటా మహలక్ష్మీరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుడాల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్



జగ్గంపేటలో ఎమ్మెల్యే చంటిబాబుకు కేక్ తినిపిస్తున్న పార్టీ నాయకులు

వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యం

జగ్గంపేట: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించేందుకు నిరంతరం కృషి చేద్దామని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. జగ్గంపేటలో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే చంటిబాబు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఎంపీపీ అత్తులూరి నాగబాబు ఎమ్మెల్యేకు కేక్ తినిపించారు. పార్టీ ఆవిర్భావం, ప్రగతి, ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు పెద్దాడ రాజబాబు, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ సయ్యద్ బాజీ, జిల్లా సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్ అప్పారావు కాపు, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి ఎంపీపీలు అత్తులూరి నాగబాబు, చలగళ్ల దొరబాబు, తోట రవి, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, జగ్గంపేట గ్రామ ఉప సర్పంచ్ బండారు రాజా, నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ కన్వీనర్ నొక్కు విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: వైఎస్సార్ సీపీ అవిర్భావ వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు గ్రామాగ్రామాన పార్టీపతాకాన్ని ఆవిష్కరించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏలేశ్వరం స్థానిక పాతబస్టాండ్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ పట్టణాధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. పార్టీ నాయకులు సామంతుల సూర్యకుమార్, సుంకర రాంబాబు, వాగు బలరామ్, అలమండ వీరరాఘవస్వామి, తొండారపు రాంబాబు, దాకమర్రి లోవరాజు, పైలవిజయ్, డేగల వెంకటరమణ, సుంకరసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పెద్దనాపల్లిలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.

రౌతులపూడి: ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ ఆదేశాల మేరకు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేసి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. రౌతులపూడి సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచారు. కార్యక్రమాల్లో ఎంపీపీ జి.రాజ్యలక్ష్మి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ వాసిరెడ్డి భాస్కరబాబు, అన్నవరం ట్రస్టుబోర్డు మాజీ డైరెక్టర్ వాసిరెడ్డి జమీలు, డీసీసీబీ డైరెక్టర్ పులి మధు, పార్టీ మండల కన్వీనర్ జిగిరెడ్డి శ్రీను, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సీహెచ్‌వీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని ఒమ్మంగిలో వైఎస్సార్ సీపీ మండల నేత రామిశెట్టి చినబాబు ఆధ్వర్యంలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.

తుని రూరల్: మండలంలోని ఎస్.అన్నవరం, హంసవరం, కేఓ మల్లవరం, తేటగుంట, వల్లూరు, రాపాక, టి.తిమ్మాపురం గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్య నాగేశ్వరరావు, తుని ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పోతుల లక్ష్మణ్, మండల సచివాలయాల కన్వీనర్ సకురు నాగేంద్ర నెహ్రూ, నాయకులు గంటా చక్రరావు, కుసనం దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

గోకవరం: స్థానిక ఎస్‌వీఆర్ ఫంక్షన్ హాలులో ఆదివారం వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీని స్థాపించిన అనతికాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకురావడమే కాకుండా జనరంజకమైన పాలన అందిస్తున్నారని కొనియాడారు. పార్టీ నాయకులు సుంకర వీరబాబు, దాసరి రమేష్, వరసాల ప్రసాద్, కర్రి సూరారెడ్డి, నరాలశెట్టి నర్సయ్య, చింతల అనిల్‌కుమార్, తోలేటి రాంప్రసాద్, తాటికొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటనందూరు: బిళ్లనందూరులో ఎంపీపీ లగుడు శ్రీనివాసు పార్టీను జెండాను ఆవిష్కరించారు. తొలుత దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. జగన్నాథపురంలో సొసైటీ అధ్యక్షుడు గొర్లి రామచంద్రరావు, లోవదేవస్థానం చైర్మన్ గొర్లి అచ్చియ్యనాయుడు, కోటనందూరులో సర్పంచ్ గర్సింగు శివలక్ష్మి, తుని ఏఎంసీ చైర్మన్ వెలగా వెంకటకృష్ణాజీ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు.

శంఖవరం: గ్రామంలో ఎంపీపీ పర్వత రాజుబాబు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. తొలుత దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ కేక్ కట్ సంబరాలు జరిపారు. సొసైటీ చైర్మన్ కొండమూరి చంటిబాబు, వైస్ సర్పంచ్ చింతనీడి కుమార్, బుర్ర లచ్చబాబు, జట్లా సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గోకవరంలో కేక్ కట్ చేసి తినిపించుకుంటున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



రౌతులపూడి మార్కెట్ సెంటర్లో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



శంఖవరంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ పర్వత రాజబాబు

ఆధ్యాత్మిక భావాన్ని అలవర్చుకోవాలి

ప్రత్తిపాడు: ప్రతిఒక్కరూ స్వామి వివేకానంద ఆధ్యాత్మిక భావాన్ని అలవర్చుకోవాలని సూర్య భాస్కరేంద్ర సరస్వతీ స్వామీజీ (ఉత్తరకాశీ హిమాలయాలు) అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల భక్తుల అందించిన విరాళాలు సుమారు రూ.6 లక్షలతో ప్రత్తిపాడు నరేంద్రగిరిపై అధునీకరించిన స్వామి వివేకానంద విగ్రహాన్ని, పెద్దాపురం బచ్చు ఫౌండేషన్ నిర్మించిన ధ్యాన మందిరాన్ని ఆదివారం ఆయన పునః ప్రారంభించారు. హిందూ ధర్మాన్ని విస్తృత పరచడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షుడు వినిశ్చిలానంద మహారాజ్ మాట్లాడుతూ నరేంద్రగిరిని ఆధ్యాత్మిక కేంద్రంగా, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పరిషత్ సభ్యులు కృషి చేయాలని కోరారు. అనంతరం సూర్య భాస్కరేంద్ర సరస్వతీ స్వామీజీ, రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షులు వినిశ్చలానంద మహారాజ్‌ను స్వామి వివేకానంద పరిషత్ అధ్యక్షుడు గుడాల వెంకటరత్నం ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు బెహరా రాజరాజేశ్వరి, మినర్వా విద్యా సంస్థల అధినేత డీవీఎస్ రమేష్‌రాజు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బెహరా దొరబాబు, బీజేపీ నాయకుడు శింగిలిదేవి సత్తిరాజు, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యదర్శి రాసంశెట్టి రాజా, ఉపసర్పంచ్ మదినే నూకరాజు, చిత్రా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




నరేంద్రగిరిపై వినిశ్చిలానంద మహారాజ్‌ను సత్కరిస్తున్న వివేకానంద పరిషత్ అధ్యక్షుడు వెంకటరత్నం

వాహనచోదకులకు భద్రతే లక్ష్యం కావాలి

హైవే ప్రాజెక్టు మేనేజర్ రజనీకాంత్


తుని రూరల్: వాహనచోదకులు, ప్రయాణికులకు భద్రతే లక్ష్యం కావాలని హైవే ప్రాజెక్టు మేనేజర్ రజనీకాంత్ అన్నారు. మండలంలో తేటగుంట హైవే నిర్వహణ యార్డులో దివాన్ చెరువు, అనకాపల్లి టోల్ ప్లాజాల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం 52వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రతపై హైవే ప్రాజెక్టు మేనేజర్ రజనీకాంత్ అవగాహన కల్పించారు. టోల్‌ప్లాజాలు, రోడ్ల నిర్వహణ, హైవే పెట్రోలింగ్, తదితర విభాగాల్లో పని చేస్తూ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులను మెమెంటోలతో సత్కరించారు. ఏజీఎం ఎన్.శ్రీనివాస్, హెచ్ఎస్‌సీ హెడ్ కె.శ్రీనివాస్, హెచ్ఎస్‌సీ మేనేజర్ అశోక్, సేఫ్టీ ఆఫీసర్ అజయ్, తుని రూరల్ ఎస్సై ఎ.బాలాజీ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నెహ్రూ, టోల్ ప్లాజా మేనేజర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



తేటగుంటలో ఉద్యోగులను సత్కరిస్తున్న హైవే ప్రాజెక్టు మేనేజర్ రజనీకాంత్

బాధిత కుటుంబానికి చేయూత

శంఖవరం: గ్రామంలోని అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఓం ఫౌండేషన్ సేవా సంస్థ అండగా నిలిచింది. స్థానిక అంబేడ్కర్ కాలనీలోని నేలపాటి భూషణం తాటాకిల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఓం ఫౌండేషన్ సేవా సంస్థ ప్రతినిధులు ఆదివారం బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం, కూరగాయలు, దుస్తులు, దుప్పట్లు అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు సుర్ల శ్రీనివాస్, గుద్దాటి నాగేశ్వరరావు, కొరుప్రోలు రమేష్, మెగిలి శ్రీను, షేక్ జిలానీ, ఆవాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



శంఖవరంలో బాధిత కుటుంబానికి సరకులు అందజేస్తున్న ఓం ఫౌండేషన్ సభ్యులు

జిల్లా స్థాయి పదవులు పొందిన నేతలకు సత్కారం

జగ్గంపేట: నియోజకవర్గానికి ముగ్గురు వైఎస్సార్ సీపీ నాయకులను ఉన్నత పదవులు వరించాయి. జగ్గంపేటకు చెందిన పెద్దాడ రాజబాబు (బేకరి బాబు) వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా నియమతులయ్యారు. మండలంలోని గుర్రంపాలేనికి చెందిన సయ్యద్ బాజీ జిల్లా వక్ఫ్‌బోర్డు డైరక్టర్‌గాను, పాస్టర్ నొక్కు విజయరాజు నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ కన్వీనర్‌గా నియమితులయ్యారు. దీంతో వీరిని ఆదివారం జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు వీరికి శుభాకాంక్షలు తెలిపారు.



జగ్గంపేటలో పదవులు పొందిన వైఎస్సార్ సీపీ నేతలను సత్కరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన

గండేపల్లి: మండలంలోని సూరంపాలెం ఆదిత్య, ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలల్లో చదువుతూ రామేశ్వరంపేటలో హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు మత్తు పదార్థాల (డ్రగ్స్) నివారణపై ఆదివారం స్థానిక ఎస్సై వై.గణేష్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లరాదన్నారు. సత్ప్రవర్తనతో మెలిగి కన్నవారికి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు వాడినా, విక్రయించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జగ్గంపేట సీఐ బి.సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్సై వై.గణేష్ కుమార్ ఫోన్ నంబర్లతో ఉన్న డ్రగ్స్ రహిత సమాజం అనే పోస్టర్‌ను కళాశాల, హాస్టల్‌లో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై గణేష్‌కుమార్

ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠ పనులు ప్రారంభం

గోకవరం: స్థానిక రామలింగేశ్వరస్వామి ఆలయ (శివాలయం) మండపం పునర్నిర్మాణ, ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ పనులు ప్రారంభమయ్యాయి. ఆదివారం వేదపండితులు ప్రత్యేక పూజలు, హోమాలు చేసి పనులను ప్రారంభించారు. ప్రస్తుతం ఉన్న మండపం స్థానంలో కొత్త మండపం ఏర్పాటు చేయడంతో పాటు ధ్వజస్తంభాన్ని సైతం తొలగించి దాని స్థానంలో మరో ధ్వజస్తంభాన్ని పునఃప్రతిష్ఠిస్తున్నారు. సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, వల్లీదేవి దంపతులు పీటలపై కూర్చొని స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా ధ్వజస్తంభాన్ని తొలగించారు. ఆలయ మండపం పునర్నిర్మాణంతో పాటు ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠకు సహకరించే దాతలు ఎవరైనా ఉంటే ఆలయంలో సంప్రదించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. గ్రామ పెద్దలు దాసరి తమ్మన్నదొర, గాజింగం సత్తిబాబు, దాసరి రమేష్, సుంకర వీరబాబు, దాసరి సతీష్‌బాబు, వరసాల ప్రసాద్, తుమ్మల చిన్నబ్బు పాల్గొన్నారు.



గోకవరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పండితులు

డీ వార్మింగ్ డేను విజయవంతం చేయాలి

తొండంగి: పిల్లల్లో రక్తహీనత సమస్యను నివారించేందుకు మంగళవారం నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏవీ నగరం పీహెచ్‌సీ వైద్యాధికారి పి.రవికుమార్ కోరారు. విద్యార్థులు రక్తహీనత సమస్యకు గురికాకుండా వారితో ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలన్నారు. పీహెచ్‌సీ పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ 2 నుంచి నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తామని తెలిపారు.

రత్నగిరిపై సూర్యనమస్కారాలు



రత్నగిరిపై సూర్య నమస్కారాలు నిర్వహిస్తున్న పండితులు

అన్నవరం: రత్నగిరిపై సత్యదేవుని సన్నిధిలో ఆదివారం సూర్యనమస్కారాలు నిర్వహించారు. రత్నగిరి కళా వేదికపై ఆలయ పండితులు ఉదయం తొమ్మిది గంటలకు సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు చేసి వివిధ భంగిమల్లో సూర్య నమస్కారాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. పండితులు కొంపెల్ల మూర్తి, ఆకొండి కృష్ణశర్మ, రాందాసు, నాగాబట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.